యాప్ ట్రబుల్..!

- నత్తనడకన ఇందిరమ్మ ఇళ్ల సర్వే
- గత నెల 31తో ముగిసిన గడువు
- జిల్లాలో 53.51శాతమే నమోదు
- చాలా చోట్ల కనిపించని ప్రజాపాలన వివరాలు



కాటారంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న సిబ్బంది

జయశంకర్ భూపాలపల్లి. జనవరి 2 (నమస్తే తెలంగాణ) : ఇందిరమ్మ ఇళ్ల సర్వే నత్తనడకన కొనసాగుతుంది. యాప్‌లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలతో సిబ్బంది సతమతమవుతున్నారు. యాప్ ఓపెన్ కాకపోవడం, ఓపెన్ అయినా నమోదు జాప్యం కావడంతో ఒక్కో ఇంటి సర్వే అరగంటకు పైగా పడుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు. దీంతో సర్వే రోజుల తరబడి కొనసాగుతున్నది. కాగా, ప్రభుత్వం డిసెంబర్ 31తో సర్వే పూర్తి చేయాలని ఆదేశించినా ఇప్పటి వరకు సగం సైతం పూర్తి కాలేదు. ప్రభుత్వం ఇచ్చిన గడువు పూర్తయినా జిల్లాలో కేవలం 53.51 శాతం సర్వే మాత్రమే జరిగింది. యాప్‌లో తమ ప్రజాపాలన దరఖాస్తు వివరాలు కనిపించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో సరిగా నమోదు చేయకపోవడం వల్లే తమ డేటా కనిపించడం లేదని వాపోతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే అయినా పారదర్శకంగా జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరో నెల రోజులైనా సర్వే పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

యాప్‌లో సాంకేతిక సమస్యలు

ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో సాంకేతిక సమస్యలు సిబ్బందిని, ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. లాగిన్ రాకపోవడంతో గంటల తరబడి సిబ్బంది, ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. లాగిన్ వచ్చినా వివరాల నమోదు ఆలస్యమవుతుందని పేర్కొంటున్నారు. గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, ఉపాధిహామీ ఉద్యోగులు, సిబ్బంది, మున్సిపాలిటీ పరిధిలో బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ ఉద్యోగులను పూర్తి స్థాయిలో సర్వేలో ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలు, పట్టణంలో కార్యాలయాలకు చెందిన ఉద్యోగులు, సిబ్బందిని వినియోగించుకున్నప్పటికీ యాప్‌లో సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారాయి. యాప్‌లో సర్వే చేసిన వారి వివరాలు పలు చోట్ల చేయనట్లు చూపిస్తున్నాయని, ఒక్కో దరఖాస్తుకు అరగంటకు పైగా సమయం పడుతుందని ఉద్యోగులు చెప్తున్నారు. జిల్లాలోని 11 మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీలో గత నెల 10న ప్రారంభమైన సర్వే డిసెంబర్ 31తో ముగియగా ఇప్పటి వరకు 53.51 శాతం మాత్రమే నమోదైంది.

66,063 దరఖాస్తుల నమోదు

జిల్లాలో 66,063 దరఖాస్తులను ఉద్యోగులు ఇప్పటి వరకు సర్వే చేశారు. మొత్తం 1,23,461 దరఖాస్తులు రాగా, గత నెలాఖరు వరకు 66,063 దరఖాస్తులను సర్వే చేసి యాప్‌లో నమోదు చేశారు. కాటారం, రేగొండ, టేకుమట్లలో 60 శాతం సర్వే పూర్తయింది. భూపాలపల్లి మండలంలో 6,859 (58.95 శాతం), మున్సిపాలిటీ పరిధిలో 4,024 (45.11 శాతం), చిట్యాల మండలంలో 6,093 (55.34 శాతం), గణపురం మండలంలో 4,958(43.89 శాతం) , కాటారం మండలంలో 7,377 (60.27 శాతం), మహదేవపూర్ మండలంలో 5,501 (53.06 శాతం), మల్హర్ మండలంలో 3,406 (38.11 శాతం), మొగుళ్లపల్లి మండలంలో 5,759 (52.75 శాతం), మహాముత్తారం మండలంలో 4,248 (46.90 శాతం), పలిమెల మండలంలో 1,744 (69.65 శాతం), రేగొండ మండలంలో 11,313 (60.75 శాతం), టేకుమట్ల మండలంలో 4,781 (60.14 శాతం) దరఖాస్తులను యాప్‌లో నమోదు చేశారు.

విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

గణపురం, జనవరి 2 : గ్రామీణ విద్యార్థులకు విద్యాభివృద్ధిలో తోడ్పాటు అందించే దిశగా కృషి చేయడం అభినందనీయమని హెచ్ఎం దేసు సతీశ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఇరుకుళ్ల రమణయ్య కుమారులు మునీందర్, ముక్తేశ్వర్, మురళీకృష్ణ గురువారం మండలకేంద్రంలోని పాఠశాలకు రూ.25 వేలతో సైన్స్ ల్యాబ్ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ పుట్టిన గడ్డపై మమకారంతో రమణయ్య కుమారులు పాఠశాలకు విలువైన సామగ్రి అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇరుకుళ్ల లక్ష్మి, ఉపాధ్యాయులు భరత్‌కుమార్, కుమారస్వామి, షకీరాబేగం, రాంబాబు, రమేశ్, శ్రీనివాస్, దేవేందర్, సదానందం, ముస్తాఖ్, హేమలత, పీడీ సరిత ఉన్నారు.

మావోయిస్టుల కుటుంబ సభ్యులతో ఎస్పీ శబరీష్

లొంగుబాటుకు కృషి చేయాలి

మావోయిస్టు కుటుంబ సభ్యులకు ములుగు ఎస్పీ శబరీష్ సూచన

ములుగు, జనవరి 2 (నమస్తే తెలంగాణ) : అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు వారి కుటుంబ సభ్యులు కృషి చేయాలని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో గురువారం మావోయిస్టు రాష్ట్ర కమిటీ హోదాకు చెందిన వెంకటాపురం మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న, తాడ్వాయి మండలం కాల్వపల్లికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్, గోవిందరావుపేట మండలం ముద్దులగూడెం గ్రామానికి చెందిన కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, జిల్లా కమిటీ హోదాలో ఉన్న కన్నాయిగూడెం మండలం తుపాలగూడెం గ్రామానికి చెందిన పులసం పద్మ అలియాస్ గంగక్క, ఏటూరునాగారం మండలం గోగుపల్లి గ్రామానికి చెందిన ఈసం అర్జున్ అలియాస్ రఘుపతి, పార్టీ సభ్యుడైన ఏటూరునాగారం మండలానికి చెందిన సదనపల్లి చందు కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. పోలీసుల ఎదుట లొంగిపోవడం ద్వారా ప్రభుత్వం నుంచి వారిపై ఉన్న రివార్డు నగదును ఇవ్వనున్నట్లు చెప్పారు. దీంతో పాటు పునరావాస పథకం కింద అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పీ మావోయిస్టుల కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ ఉన్నారు.

కొత్తగూడెం అవాస గ్రామాన్ని జీపీగా గుర్తించాలి

ఏటూరునాగారం, జనవరి 2 : మండలంలోని కొండాయి పంచాయతీ పరిధి దొడ్ల కొత్తూరు సమీపంలోని కొత్తగూడెం గ్రామాన్ని పంచాయతీగా గుర్తించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తిప్పనపల్లి రవీందర్, గ్రామ పెద్దలు పాయం వెంకటయ్య, తుడుందెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాపారావు, పాయం సురేశ్, నాయకులు, గ్రామ పెద్దలు మందపల్లి సత్యం, రాజు, మాదిరి వేణు, వావిలాల శ్రీను కోరారు. కొండాయి గ్రామం వరద ముంపునకు గురవుతున్నందున కొత్తగూడెం గ్రామంగా ఏర్పాటు చేసుకుని కొంత మంది ఇక్కడ నివాసం ఉంటున్నారని వారు తెలిపారు. మంత్రి సీతక్క, అధికారులు స్పందించి కొత్తగూడెంను గ్రామ పంచాయతీగా ప్రకటించాలని కోరారు.

అధికారులను కలిసిన టీఎన్‌జీవోలు

ములుగురూరల్, జనవరి 2 : నూతన సంవత్సరం సందర్భంగా టీఎన్‌జీవో నాయకులు గురువారం కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, అడిషనల్ కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్‌జీవో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, నాయకులు రమాదేవి, సునిత, యుగేందర్‌రెడ్డి, శ్రీవాణి, విజయ, సరిత, రాంగోపాల్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ప్రశాంత్, వరుణ్, ఈశ్వర్, భాస్కర్, మేఘన, ప్రత్యూష, స్నేహ ఉన్నారు.

గురుకులాల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, జనవరి 2 : సంక్షేమశాఖ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ములుగు డీసీవో ఏ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు ఇంగ్లిష్ మీడియం ప్రవేశాలకు ప్రభుత్వం ప్రవేశపరీక్ష నిర్వహిస్తుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు పరీక్ష రాసేందుకు ఫిబ్రవరి 1వ తేదీలోగా తగిన ధృవపత్రాలతో https://tgcet.ccg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

చిట్యాల, జనవరి 2 : మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆదేశాలతో గురువారం సైబర్ నేరాలపై హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ , మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ రమేశ్, కానిస్టేబుళ్లు లాల్ సింగ్, లింగన్న, సందీప్, నాగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాల్సిందే..

మహదేవపూర్, జనవరి 2 : ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిందేనని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లక్షల డబ్బులు.. వేల గొంతుల మహా ప్రదర్శన'ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలాధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్, సీనియర్ నాయకులు నల్లభూగ ధరయ్య, తూడిచర్ల దుర్గయ్య పాల్గొన్నారు.

దళితబంధు నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలి

మంగపేట, జనవరి 2 : దళితబంధు నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 6న ములుగు జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న దళితబంధు లబ్ధిదారుల ఆత్మగౌరవ సభ పోస్టర్లను ఆయన గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే కేబినెట్ మీటింగ్‌లో దళిత బంధు నిధులు విడుదలకు సానుకూల ప్రకటన చేసి, అంబేద్కర్ ఆభయ హస్తం పథకాన్ని ప్రారంభించాలని కోరారు. రెండో విడుత ఎంపికైన లబ్ధిదారులకు వివిధ జిల్లాల కలెక్టర్ల అకౌంట్లో ఉన్న డబ్బులు వేయమని ఏడాది కాలంగా ఎన్ని నిరసనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంలో మంత్రి సీతక్క స్పందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారు దర్శనాల సంజీవ, మండల అధ్యక్షుడు బియ్యం శ్రీను, జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్యాంబాబు, డివిజన్ ఇన్‌చార్జి కాళ్ల రామకృష్ణ, ఎనగందుల మొగిలి, జయరాజు, దేవేందర్, కిశోర్, రాము, కూకట్ల శ్రీను, సారయ్య, మంచాల నాగేంద్ర, బాబు, పూసల నర్సింహారావు, మోదుగు బాబు, కేశవులు, బీస సాంబయ్య, సతీశ్, ఏకాంతం పాల్గొన్నారు.

మూడు మోటర్లతో దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, జనవరి 2 : దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని మోటర్లను గురువారం పునఃప్రారంభించారు. ముందుగా ఫేస్-3లోని ఒక మోటర్ ఆన్ చేసి, తర్వాత ఫేస్ 2, 3లోని ఒక్కో మోటర్ ఆన్ చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. మూడు మోటర్ల ద్వారా రోజుకు 831 క్యూసెక్కుల గోదావరి నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం చెప్పారు.

మంత్రి సీతక్కను కలిసిన కలెక్టర్ దివాకర

నీతక్కకు మొక్క ఇస్తున్న కలెక్టర్

ములుగురూరల్, జనవరి 2 : ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కను గురువారం కలెక్టర్ టీఎస్ దివాకర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి మొక్క అందజేశారు.

విద్యార్థుల ఫొటోలతో క్యాలెండర్ ఆవిష్కరణ

మహాముత్తారం, జనవరి 2 : మండలంలోని కొర్లకుంట పాఠశాల విద్యార్థుల ఫొటోలతో కూడిన క్యాలెండర్‌ను హెచ్ఎం శిరీష అధ్యక్షతన గురువారం ఎంతోవో పాశం సంజీవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కూడా సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కామెడీ సతీశ్ రెడ్డి, కుసుమ కృష్ణమోహన్, సుష్మ, రాధిక, సతీశ్‌కుమార్ సమ్మయ్య, మౌనిక, తల్లిదండ్రులు రాజు, ఉమ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో సంజీవరెడ్డి

MYTHRI THEATRES
కిమల్ 70 ఎంఎం ఎ/సి – బాలానగర్
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ | MYTHRI THEATRES మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ | MYTHRI THEATRES జగదాంబ - ఘట్‌కేసర్

SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	సాయిరామ్ - మల్కాజ్‌గిరి	విజేత ఎ/సి - బోరబండ	ఆరాధన ఎ/సి - తార్నాక
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	అలంకార్ - లంగర్‌హౌస్	రామకృష్ణ 35 ఎ/సి - అబిడ్స్	సెవెన్‌హిల్స్ - ఖైరతాబాద్
శాంతి 70 - నారాయణగూడ	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	BR హైటెక్ - మాదాపూర్	స్వప్న 35 - కాటేదాన్
భ్రమరాంబ/మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి	పంపూర్ణ - వనస్థలిపురం	VLS శ్రీదేవి - చిలకలగూడ	సాయిపూజ - సూరారం
అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి	రంగ ఎ/సి - జీడిమెట్ల	శ్రీరమణ 35 - అంబర్‌పేట్	గణేష్ ఎ/సి - శంషాబాద్
తాక్కొలి - ఇ.సి.ఐ.ఎల్	నర్తకి ఎ/సి - అల్వాల్	జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	ముకుంద్ ఎ/సి - మేడ్చల్	సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	సాయిరంగ - మియాపూర్	తారకరామ ఎ/సి - కాచిగూడ	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - చందానగర్	మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్	ASIAN శివగంగ ఎ/సి - గడ్డిన్నారం
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR PRISM మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ స్క్వేమాల్ - సనత్‌నగర్	ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహా - మియాపూర్	మూవీటైమ్ యస్ఎల్‌బి - గచ్చిబౌలి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ	లూలూ మాల్ - కూకట్‌పల్లి	ASIAN పినీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ	CCPL - మల్కాజ్‌గిరి	ASIAN పినీప్లానెట్ - కొంపల్లి	
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ	డి.ఎల్.ఎస్ - ఉప్పల్	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి	ASIAN విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్	మంత్రామాల్ - అత్తాపూర్	ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్	ASIAN పినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	సుధ ఎ/సి - శాలిబండ	ఎఎఎ - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ	మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్	టీఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి	ఎఎంబి - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
	AMR ఎఎంఆర్ - మౌలాలి		GPR జిపిఆర్ - కూకట్‌పల్లి	జెపి ఎ/సి - చందానగర్

జెమిని ఎ/సి - వరంగల్	లలిత 70 ఎ/సి - ఇల్లందు	ఏషియన్ నటరాజ్ - సిరిసిల్ల	MYTHRI వెంకటేశ్వర - ధోరకొండ	నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
పివిఆర్ యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	తిరుమల ఎ/సి - సూర్యపేట్	SVC జెమిని - మంచిర్యాల
రామ్/లక్ష్మణ్ కాంప్లెక్స్ - వరంగల్	మమత ఎ/సి - కరీంనగర్	MYTHRI శ్రీనివాస - వనపర్తి	వెంకటేశ్వర - మిర్యాలగూడ	మహేశ్వరి - మంచిర్యాల
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	SVC ప్రతిమా - కరీంనగర్	MYTHRI పార్థసారథి - కల్వకుర్తి	విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ	వెంకటేశ్వర - మంచిర్యాల
అశోక ఎ/సి - హన్మకొండ	శ్రీనివాస ఎ/సి - కరీంనగర్	MYTHRI మనోహర్ - నారాయణపేట్	మంజుల ఎ/సి - చిట్యాల్	కమల ఎ/సి - బైంసా
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	ఏషియన్ ప్యారడైజ్ - కరీంనగర్	SVC వెంకటేశ్వర - గద్వాల	రామకృష్ణ ఎ/సి - నకిరేకల్	శ్రీనివాస - మంచిర్యాల
భవాని ఎ/సి- కాజీపేట్	శ్రీనివాస - గోదావరిఖని	పరమేశ్వర - షాద్‌నగర్	సాయిబాబా - హుజూర్‌నగర్	తిరుమల ఎ/సి - నిర్మల్
కాకతీయ ఎ/సి - పరకాల	లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి	SVC నటరాజ్ - నల్గొండ	SVC దేవి - నిజామాబాద్	లక్ష్మి ఎ/సి - కానాపూర్
SVC సూర్య - మహబూబాబాద్	సీతారామ - మణుగూర్	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	పివిఆర్ వేణు - నిజామాబాద్	మహానంద - లక్ష్మెట్టిపేట్
SVC కృష్ణ ఎ/సి - జనగాం	అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	వెంకటరామ - సిర్పూర్‌కాగజ్‌నగర్
ఏషియన్ సాయిరామ్ - ఖమ్మం	అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట	శివసాయి ఎ/సి - ఐజా	వి.శాంతి ఎ/సి - కామారెడ్డి	మహేశ్వరి - కొత్తగూడెం
వెంకటేశ్వర ఎ/సి - పాల్వంచ	పంచిత 70 ఎ/సి - పెద్దపల్లి	రంగ 70 ఎ/సి - కొదాడ	అలంకార్ ఎ/సి - సూర్యపేట్	రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
శాంతి 70 ఎ/సి - మధిర	VLS శ్రీరామ - జగిత్యాల	శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్	పివిఆర్ జెఆర్ - ఆర్మూర్	సాయిదత్త ఎ/సి - మెదక్
లక్ష్మి 70 ఎ/సి - కల్లూరు				

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.40,2.20,6.00,9.45
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.40,6.20,10.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి	సెవెన్‌హిల్స్ ఎ/సి - ఖైరతాబాద్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్	తారకరామ - కాచిగూడ	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్	ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల	ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
SVC శివశక్తి ఎ/సి - కాప్రా	విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	వైజయంతి ఎ/సి - నాచారం	ASIAN లక్ష్మీకళ - మూసాపేట్
SVC గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ	మల్లికార్జున - కూకట్‌పల్లి	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీరాములు - మూసాపేట్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్

వరంగల్ జిల్లా				ఆదిలాబాద్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్	సత్యభాస్కర్ - మణుగూర్	నటరాజ్ ఎ/సి - హుజూరాబాద్	MYTHRI మనోహర్ - నారాయణపేట్	మహేశ్వరి ఎ/సి - ఆదిలాబాద్
రామ్ 70 ఎ/సి - వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	విమల్ 70 ఎ/సి - సిరిసిల్ల	SVC రామకృష్ణ - షాద్‌నగర్	వెంకటేశ్వర - మంచిర్యాల
పివిఆర్‌యస్2 - వరంగల్	బాలాజీ ఎ/సి - దుమ్ముపేట్	మురళీ డీలక్స్ - జమ్మికుంట	SVC వెంకటేశ్వర - గద్వాల్	SVC జెమిని - మంచిర్యాల
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర	పంచిత ఎ/సి - పెద్దపల్లి	పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట	నారాయణ ఎ/సి - నిర్మల్
అమృత ఎ/సి - హన్మకొండ	లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట్	శివరామకృష్ణ - వేములవాడ	శ్రీమాధవ్ ఎ/సి - ఐజ	బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
MYTHRI లక్ష్మి - మహబూబాబాద్	వెంకట్రామ ఎ/సి - తాళ్లాడ	లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల	రవి ఎ/సి - నాగర్‌కర్నూల్	వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
SVC దేవి ఎ/సి - జనగాం	సాయిబాలాజీ - నేలకొండపల్లి	నిజామాబాద్ జిల్లా	సాయిరాం ఎ/సి- అచ్చంపేట్	మెదక్ జిల్లా
జయ డీలక్స్ - పరకాల	శ్రీదుర్గ ఎ/సి - బోనకల్	SVC విజయ - నిజామాబాద్	నల్గొండ జిల్లా	పినీమ్యాక్స్ 70 ఎ/సి - మెదక్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ	కరీంనగర్ జిల్లా	ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్	MYTHRI వెంకటేశ్వర - నల్గొండ	రుక్మిణి 70 ఎ/సి - సంగారెడ్డి
బాలాజీ ఎ/సి - ములుగు	MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్	పివిఆర్ వేణు - నిజామాబాద్	ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ	ఏషియన్ బాలాజీ - సిద్దిపేట్
సూర్యకాశమందిర్ - నెక్కొండ	SVC ప్రతిమా - కరీంనగర్	పివిఆర్ జెఆర్ ఎ/సి - ఆర్మూర్	ఏషియన్ శ్రీనివాస - కోదాడ	మోహన్ ఎ/సి - జహీరాబాద్
ఖమ్మం జిల్లా	ముక్తా2శ్రీనివాస - కరీంనగర్	ప్రియ 70 ఎ/సి - కామారెడ్డి	నవ్య ఎ/సి - సూర్యాపేట్	జ్యోతి ఎ/సి - సదాశివపేట్
MYTHRI కెపియస్(ఆదిక్య) - ఖమ్మం	ప్యారడైజ్ సినిమాస్ - కరీంనగర్	మహేశ్వరి - బాన్సువాడ	ఏషియన్ తిరుమల - సూర్యాపేట్	రంగారెడ్డి జిల్లా
శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం	MYTHRI రాజేష్ - గోదావరిఖని	వెంకటేశ్వర ఎ/సి - బోధన్	వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్	SVC తిరుమల - తాండూర్
SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం	శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్	మహబూబ్‌నగర్ జిల్లా	వసుంధర ఎ/సి - భువనగిరి	పినీమ్యాక్స్ - వికారాబాద్
ఉదయ్ భాస్కర్ - భద్రాచలం	యస్ఆర్ సినిమాని - మంథాని	ఎవిడి ఎ/సి - మహబూబ్‌నగర్	శ్రీనివాస ఎ/సి - పాలమూరు	వెంకటేశ్వర ఎ/సి - చెవేళ్ల
కళాంజలి ఎ/సి - ఇల్లందు	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	MYTHRI శ్రీనివాస - వనపర్తి	శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్	
శాంతి ఎ/సి - పాల్వంచ	సాయికృష్ణ